ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక

## జర్నలిస్టులు కావలెను

**మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...**

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 17 మార్చి 2024 పేజీలు 8

# రియల్‌పై పోలీసుల కన్ను

## ఎట్టకేలకు కేసు నమోదు చేసిన పోలీసులు

**బాధితుల పక్షాన చర్యలు చేపట్టిన సిపి**

**నోటీసులకు స్పందించిన దేవలపర్స్**

**పైనాన్సియర్స్ మొదలైన వణుకు**




పోలీసులు ఎఫ్ఐఆర్ నెం. 77/2024 నమోదు చేసి ఐపిసి సెక్షన్ 406, 420 రెడ్విత్ 120బి, డిపాజిటర్స్ యాక్టు సెక్షన్ 5లో కేసు నమోదు చేసారు. ఈ మేరకు విచారణ

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో - ప్రజాజ్యోతి - ఎడ్ల సంజీవ్)

రియల్ మాఫియాపై పోలీసులు డేగ కన్ను వేయడంతో అసలు సంగతి వెలుగులోకి రానుంది. ఇప్పటికే నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ బైపాసు రోడ్డులోని రియల్ వెంచర్ చేసిన జెజె డెవలవర్స్ యజమానులపై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేసారు. వీరితో పాటు పట్టెదారులపై సైతం కేసు నమోదు కావడం చర్చనీయాంశంగా మారింది. నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు డిచ్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. కేసు నమోదు అయిన వారికి పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. నోటీసులకు సమాచారం అందిన తర్వాత తదువరి చర్యలు తీసుకుంటారని తెలుస్తుంది. బాధితుల ఫిర్యాదు మేరకు డిచ్పల్లి పోలీసులు ఎఫ్ఐఆర్ నెం. 77/2024 నమోదు చేసి ఐపిసి సెక్షన్ 406, 420 రెడ్విత్ 120బి, డిపాజిటర్స్ యాక్టు సెక్షన్ 5లో కేసు నమోదు చేసారు. ఈ మేరకు విచారణ జరుగుతుంది.విచారణ అధికారిగా ఉన్న సిఐ మల్లేష్ శనివారం పలువురు బాధితులతో పాటు దెవలపర్స్, పట్టేధారుల నుంచి సమాచారం సేకరించారు. ఇదిలా ఉండగా పైనాన్షియర్స్ నుంచి పూర్తిస్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు.ఈ భూమి కొనుగోళ్లకు సంబంధించిన లావాదేవీలపై ఆరా తీసినట్లు తెలిసింది.

మిగతా 2లో..

# పేకాట స్థావరాల పై నిఘా కరువు

## జోరుగా పేకాట....

పేకాటనే వృత్తిగా మార్చుకున్న కొందరు వ్యక్తులు..

పేకాటతో నాశనం అవుతున్న జీవితాలు....

రహస్య ప్రదేశాలే అడ్డాలు...

ఆకర్షితులవుతున్న యువకులు

నిద్ర మత్తులో అధికారులు..



రుద్రూర్, మార్చ్ 16 (ప్రజాజ్యోతి) :
పేకాట సరదాగా మొదలై.. ఆ తర్వాత బానిసై జేబులను గుల్లచేస్తున్నది. రుద్రూర్ గ్రామ శివారులో గల చెరువు కట్ట, పంట పొలాలల్లో, లింగంపల్లి శివారులో జోరుగా పేకాట నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు పేకాట స్థావరాలను నిర్వహిస్తున్నారని, పేకాటతో జీవితాలు నాశనం అవుతూ.. కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు లేకపోలేదన్నారు.

మిగతా 2లో..

# ఏ పార్టీ వారు ఓట్లు అడిగిన వేస్తామని చెప్పండి

పార్టీలు ముఖ్యం కాదు

ప్రజలు ముఖ్యం

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ



మాక్లూర్, ప్రజాజ్యోతి, మార్చి 16
బీజేపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల వారు వచ్చి ఓట్లు అడిగితే అడిగిన ప్రతి పార్టీ వారికి ఓట్లు వేస్తామని చెప్పాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ ప్రజలకు తెలిపారు.మండల ప్రజా పరిషత్

మిగతా 2లో..

# జనహితమే మనహితం కావాలి

**-చట్ట పరిజ్ఞానం విస్తృతం చేద్దాం జిల్లాజడ్జి సునీత**

**-న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్.**



నిజామాబాద్, మార్చి 16( ప్రజాజ్యోతి)
సివిల్ దావాలను,రాజీపడదగిన క్రిమినల్ కేసులను న్యాయార్థుల అభిమతం మేరకు రాజీపద్దతిన పరిష్కరించబడిమే న్యాయసేవ సంస్థ ప్రధాన లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కక్షిదారులనుద్దేశించి ప్రసంగించారు. చట్ట పరిజ్ఞానం జనసామాన్యంకు

మిగతా 2లో..

## పేకాట స్థావరాల పై నిఘా కరువు

(మొదటి పేజీ తరువాయి..)
రహస్య ప్రదేశాలే అడ్డాలు..
పేకాట రాయుళ్ళు పోలీసులకు, కుటుంబ సభ్యులకు, ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు గ్రామ శివారులోని రహస్య ప్రదేశాలను అడ్డాలుగా ఎంచుకొని జోరుగా పేకాట నిర్వహిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు ఏ పనులు చేయకుండా పేకాటనే వృత్తిగా మలుచుకున్నారు. పేకాట ప్రదేశంలో చిన్నాచితక గొడవలు జరిగి దాడులు జరిగిన సందర్భాలు లేకపోలేదు. అదేవిధంగా గ్రామ శివారుల్లో కొనసాగుతున్న పేకాట అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తుందని భాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు సుమారు లక్షల రూపాయల వరకు జూదం నిర్వహిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేకాట స్థావరాల పై అధికారుల నిఘా కొరవడిందని పలువురు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్ర నుండి పేకాట రాయుళ్ళు పేకాట స్థావరానికి చేరుకొని సుమారు లక్షల రూపాయల వరకు పేకాట ఆడుతున్నారనే ఆరోపణలు గుప్పు మంటున్నాయి. పేకాట స్థావరాల వద్ద మందు, విందు, చిందు%ఎ%జోరుగా నిర్వహిస్తున్నారని, సమాచారం అందించడానికి సుమారు 10 మందిని ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున డబ్బులు అందజేస్తున్నారనే ఆరోపణలు వెలువేత్తుతున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో పేకాట నిర్వహిస్తున్న కూడా అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని, ఒక వేళ అధికారులకు ముడుపులు ముట్ట చెప్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేకాట వలన కొన్ని కుటుంబాలు రోడ్డున పడిన సంఘటనలు ఉన్నాయని, పేకాట కోసం ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాలు తాకట్టు పెట్టి మరి జోరుగా పేకాట నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి పేకాట స్థావరాలపై నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు..

### ఏ పార్టీ వారు ఓట్లు అడిగిన
## వేస్తామని చెప్పండి

(మొదటి పేజీ తరువాయి..)
కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,జడ్పి చైర్మన్ విఠల్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందలన్నరు.ఏ పార్టీలో ఉన్న ప్రజలకు మేలు చేకుర్చలన్నారు.ప్రభుత్వ పథకాలు పేదవారికి అందినప్పుడే పేదల బ్రతుకులు మరుతాయన్నరు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా ఆర్మూర్ ప్రజలు ఏం ద్రోహం చేశారు.నీ కొడంగల్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకెళ్లరో నా ఆర్మూర్ నియోజకవర్గానికి అన్నీ నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేదంటే నా ఆర్మూర్ ప్రజలతో వచ్చి నీ కొడంగల్ నియోజకవర్గంలో ఆమరణ నిరహార దీక్ష చేస్తానన్నారు.ఈ సందర్భంగా రజకర్ సినిమా చూడాలని లబ్ధిదారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మెన్ విఠల్ రావు,ఎంపీపీ మస్తా ప్రభాకర్,ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,కార్పొరేటర్ రాయ్ సింగ్,బీజేపి అధ్యక్షుడు సురేశ్,తహశీల్దార్ షబ్బీర్,ఎంపిడిఓ క్రాంతి,బీజేపి నాయకులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# రియల్‌పై పోలీసుల కన్ను

(మొదటి పేజీ తరువాయి..)

**పోలీసుల చొరవపై సర్వత్ర హర్షం...**

ఈ రియల్ దందాలో డెవలపర్స్ ను నమ్మి దారుణంగా మోసపోయిన బాధితులకు న్యాయం చేసేందుకు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ స్పందించిన తీరుపై జిల్లాలో హర్షం వ్యక్తం అవుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తరచూ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అమాయకులను మోసం చేస్తున్న వైట్ కాలర్ నేరగాళ్లు సునాయాసంగా తప్పించుకుంటున్నారు. బాధితులు పోలీసులను ఆశ్రయిస్తే కేవలం చీటింగ్ కేసు నమోదు చేసిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. కానీ అవని వెంచర్ లో 68 మంది బాధితులకు జరిగిన మోసంలో తవ్విన కొద్దీ అక్రమాలు బహిర్గతం అవుతున్నాయి. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకున్న సిపి కల్మేశ్వర్ తనదైన శైలిలో విచారణకు ఆదేశించారు. తొలిసారి డిపాజిటర్స్ యాక్ట్ ను ప్రయోగించారు. ఈ యాక్ట్ ద్వారా బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ మోసంలో పాత్రధారులతో పాటు సూత్రధారుల ఆస్తులను సైతం కోర్టుకు అటాచ్ చేసే వెసులుబాటు ఉంటుంది. అంతేగాక కుట్ర పూరితంగా మోసానికి పాల్పడిన వారి బ్యాంకు డిపాజిట్లను సైతం ఫ్రీజ్ చేసే అవకాశం ఉంది.

**వణుకు మొదలైంది..!!**

రియల్ ఎస్టేట్ వెంచర్ కు అనుమతులు రాకపూర్వమే జే జే డెవలపర్స్ అనేకమంది బాధితులకు ప్లాట్లు విక్రయించి ఒప్పంద పత్రాలు రాసి ఇచ్చారు. సుమారు 10.50 కోట్ల రూపాయలు సేకరించి పట్టేదారులకు చెల్లించారు. రెండేళ్ల తర్వాత మరికొంత నగదు పట్టేదారులకు చెల్లించాల్సి ఉండగా, ఫైనాన్షియర్లను ఆశ్రయించిన డెవలపర్స్ 14 కోట్లు వడ్డీకి తీసుకొని మొత్తం భూమిని నేరుగా పట్టేదారుల నుంచి ఫైనాన్షియర్లకు సేల్ డీడ్ చేయించి ఇచ్చారు. అయితే ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఆయా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని వారి మధ్య ఒప్పందం జరిగింది. ప్రస్తుతం ఫైనాన్షియర్లు యూ టర్న్ తీసుకొని బాధితులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా ఆ వెంచర్ అనుమతులను దొడ్డి దారిన వారి పేరిట మార్పు చేయించుకున్నారు. బాధితులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని డెవలపర్స్, ఫైనాన్షియర్స్ కాళ్ళ మీద పడి వేడుకున్నా కనికరించలేదు. అంతేకాక వారిని తీవ్ర బెదిరింపులకు గురిచేసినట్లు తెలిసింది. ఈ తతంగంలో ప్రముఖ డాక్టర్ తో పాటు ఓ కూల్ డ్రింక్స్ వ్యాపారి కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేయడంతో వారిలో వణుకు మొదలైంది. రాజకీయ, ఆర్థిక బలాలను ప్రదర్శిస్తూ ఈ కేసు నుంచి బయట పడేందుకు ప్రయత్నాలు వేగవంతం చేశారు. జిల్లాలో చర్చనీయాంశంగా మారిన ఈ రియల్ మోసంలో అధికార పార్టీ నేతలు తల దూర్చేందుకు సిద్ధంగా లేకపోవడంతో ఎందుకిలా మా కర్మ కాలిపోయింది అన్నట్లుగా వారి పరిస్థితి మారింది. ఓవైపు పోలీసులు విచారణ వేగవంతం చేయగా, మరోవైపు కొందరు ఫైనాన్షియర్లు పారిపోయేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

## జనహితమే మనహితం కావాలి

(మొదటి పేజీ తరువాయి..)
మరింత చేరువ కావలసిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు.ఒక న్యాయపరమైన వివాదం న్యాయస్థానంలో ఉన్నప్పుడు ఒకపక్షం రాజీకోసం ప్రయత్నిస్తే మరోపక్షాన్ని ఆ దిశగా కదిలించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. న్యాయసేవల చట్టం ద్వారా ఏర్పరచిన లోక్ అదాలత్ లను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. సైబర్ నేరాలలో డబ్బును కోల్పోయిన బాధితులకు త్వరితగతిన తిరిగి వారి డబ్బులు ఇప్పించడానికి కోర్టులు తమ పరిధిలో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజాన్యాయపీఠాలలో ప్రజాహితమే ఇమిడి ఉన్నదని జిల్లాజడ్జి తెలిపారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ ప్రసంగిస్తు లోక్ అదాలత్ ల విజయవంతానికి పోలీసుశాఖ తనవంతు ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. న్యాయసేవలను,పోలీసు సేవలను పరిపూర్ణ%శీ%గా వినియోగించుకోవాలని అన్నారు. వ్యక్తుల మధ్య వ్యక్తిగత దూషణలు, కక్షలు తద్వారా జరిగే నేరాలు వ్యవస్థకు చేటు తెస్తాయని తెలిపారు.నేరరహిత సమాజానికి, శాంతియుత సహ జీవనానికి పౌర సమాజ తోడ్పాటు చాలా అవసరమని ఆయన అన్నారు. తెలిసి,తెలియక చేసిన చిన్న చిన్న నేరాలకు కోర్టులలో జారిమానా చెల్లించడంతో సరిపోతుందని కాని అంతకు మించిన నేరాలు రుజువైతే జైలే గతని తెలిపారు. అయిన చట్టం సమాజ విశాల ప్రయోజనాల కోసం,వ్యక్తుల మధ్య సఖ్యత కోసం, కొన్ని విషయాలలో మినహాయింపులు ఇచ్చి రాజీపడదగిన క్రిమినల్ నేరాలలో ఇరుపక్షాల ఆమోదం మేరకు రాజీపద్ధతిన కేసుల పరిష్కారానికి చట్ట అనుమతులు ఉన్నాయని విశదీకరించారు.లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జి కనకదుర్గ ,న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి,సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు,జూనియర్ సివిల్ జడ్జి కుష్బూ ,గోపికృష్ణ, శ్రీనివాస్ రావు, నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ వెంకటేశ్వర్ ,నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రాజా వెంకట రెడ్డి,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెందల ప్రదీప్, న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్,న్యాయవాదులు మానిక్ రాజు,రవి ప్రసాద్,అంకిత, రజిత,కృష్ణ గోపాల్ రావు స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ అవార్డులు,బ్యాంకు చెక్కుల అందజేత

లోక్ అదాలత్ లో సివిల్ కేసులలో రాజీపద్ధతిన పరిష్కరించుకున్న కక్షిదారులకు లోక్ అదాలత్ అవార్డులు జిల్లాజడ్జి సునీత, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అందజేశారు. మోటారు రోడ్డు ప్రమాద నష్ట పరిహార దావాలలో బాధితులకు బ్యాంకు చెక్కులను అందించారు.

# ప్రగతిశీల మహిళా సంఘం అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మార్చి 16:
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా. జిల్లా అధ్యక్షురాలు వి గోదావరి.. జిల్లా నాయకురాలు. నాగమణి.. మోడీ మతోన్మాద"పసిస్ట్ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు %జ%.గోదావరి.. జిల్లా నాయకురాలు నాగమణిలు మాట్లాడుతూ.. నేడు దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కులను, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం మని పేర్కొన్నారు. మార్చి 8న అమెరికా న్యూయార్క్ లోని పరిశ్రమలలో పనిచేసే మహిళా కార్మికులు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా, బానిస బతుకులు వెట్టి చాకిరి ఇంకెన్నాళ్లని పోరాడి మహిళలు తమ హక్కులను సాధించుకున్న రోజు అని తెలియజేశారు. మనదేశంలో ప్రధానమంత్రి మోడీ గత సంవత్సరం ఆగస్టు 15న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తూ నారీ శక్తి నారి గౌరవం అని చెప్పిన మరుక్షణమే గుజరాత్



మారణ హోమం బాధితురాలైన బిల్కిస్ భాను అత్యాచార నిందితులను చట్టాన్ని మానవతా విలువలను గాలి వదిలేసి జీవిత ఖైదు పడ్డవారిని విడుదల చేశారని నారి గౌరవం అంటే ఇదేనా, వారికి సన్మానాలు సత్కారాల అని ప్రశ్నించారు. మణిపూర్ లో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తే, అమానుషంగా, అమానవీయంగా మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచార ఘటనలను చూసి లోకమంతా అన్యాయమని కోడై కోసింది. కానీ అక్కడి ప్రభుత్వం దాడులు చేసిన వారి పక్షాన నిలబడింది అక్కడి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి మోడీ బాధ్యతారహితంగా చోద్యం చూశారన్నారు. కర్ణాటకలో హిజాబ్ ధరించిన వారిపై ఆంక్షలు విధించి వారిని చదువుకోకుండా ఆటంకం కలిగించారన్నారు. ఇవన్నీ మనువాద భావజాలాన్ని ప్రోత్సహించడం, పెంచి పోషించడంలో భాగమే నన్నారు. సాంప్రదాయం, సనాతన ధర్మం పేరిట ఒకనాడు స్త్రీల పాలిట శాపంగా మారిన దురాచారాలను రాజా రామ్ మోహన్ రాయ్ గురజాడ అప్పారావు లాంటి సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా రూపుమాపబడ్డాయి. అయితే నేటి పాలకులు వాటిని పునరావృత్తం చేస్తున్నారని మండిపడ్డారు. నాడు మహిళా లోకం సాధనకై పోరాడిన మాదిరిగా నేడు మోడీ ప్రభుత్వ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ... ఈ సభకు %జాశీష% నాయకురాలు జ్యోతి అధ్యక్షత వహించగా.. జిల్లా నాయకురాలు.. సర్పక్క.. టి లక్ష్మి, చంద్రకళ.. గీత. తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీలో గెలుపొందిన వారికి జిల్లా అధ్యక్షురాలు..%ఎ%. గోదావరి.. జిల్లా నాయకురాలు నాగమణి. సర్పక్క బహుమతులు ఇచ్చారు.. ఈ సందర్భంగా నే గల్లీ కమిటీ 15 మందితో ఎన్నుకున్నారు.

## రుద్రూర్ నూతన ఎస్సైగా భాధ్యతలు స్వీకరించిన జి. అప్పారావు...



**రుద్రూర్, మార్చ్ 16 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా జి. అప్పారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ 5 వ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యి రుద్రూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఇంతకు ముందు పనిచేసిన ఎస్సై మహేందర్ గ్రూప్ -1 ప్రిపరేషన్ కొరకై లాంగ్ లీవ్ లో వెళ్లి నందున నూతన ఎస్సై నియామకమయ్యారు.

## ఎమ్మెల్సి కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం..

### - రుద్రూర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం....



**రుద్రూర్, మార్చ్ 16 (ప్రభ న్యూస్) :** ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్ లో అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును నిరసిస్తూ శనివారం బీఆర్ ఎస్ శ్రేణులు రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సి కవితను అక్రమంగా అరెస్ట్ చేయడం ఇది సరియైన పద్ధతి కాదన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారోజీ గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, ప్రధాన కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జన్నేపల్లి మాటుకాల్వ మరమ్మత్తులు ప్రారంభించిన ఎమ్మెల్యే.

నవీపేట , ప్రజాజ్యోతి , మార్చ్ -16 .
నవీపేట మండలం జన్నేపల్లి మాటు కాల్వ మరమ్మత్తు పనులను శనివారం బోధన్ ఎమ్మెల్యే పి .సుదర్శన్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు . జన్నెపల్లి ,సిరను పల్లి , లింగాపుర్ గ్రామాల రైతులకు చెందిన సుమారు 1800 ఎకరాలకు సాగు నీరందించ గలిగే ఈ మాటు గత కొన్ని సంవత్సరాలుగా పూడుకు పోయి శ్థిలావస్థకు చేరింది . ఇటీవల రైతులు ఎమ్మెల్యేను కలిసి మాటు కాల్వ మరమ్మత్తు మరమ్మతుకొరకు విన్నప్తి చేశారు . స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారు ..ఆయకట్టు రైతులు దగ్గరుండి పనులు నాణ్యతగా చేయించుకోవాలన్నారు . వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి చెయాలన్నారు . ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు గౌడ్ ,సురేష్ ,. సంజీవ రెడ్డి , గంగాధర్ ,, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు .



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 16:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో గత నెల 25వ తేదీన నిర్వహించిన పదవ తరగతి ప్రతిభ పరీక్షలో మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ పేరుతో బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించి వారిలో ఉన్న భయాందోళన తొలగిస్తూ , వార్షిక పరీక్షల్లో ఉన్నతమైన మార్కులు సాధించే రకంగా అభినందన సభ నిర్వహించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం





ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి ప్రతిభ పరీక్షను నిజామాబాద్ నగరంలో దాదాపు 1200 మంది విద్యార్థులు,23 పాఠశాలల విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు అని అందులో 30 మంది వరకు బహుమతులకు ఎంపికయ్యారని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రామారావు గారు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి గారు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ నరహరి సార్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు భయాందోళనలు వదిలి ప్రశాంతతతో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని అన్నారు అలాగే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలియజేశారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి రామారావు గారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రతిభా పరీక్షలు వ్యాసరచన పోటీలు క్రీడాలు లాంటివి నిర్వహిస్తూ ఒక సంపూర్ణ విద్యార్థిగా ప్రతి ఒక్క విద్యార్థిని తీర్చిదిద్దే కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడం చాలా మంచి విషయం అని కొనియాడారు. అదేవిధంగా పోరాటం ద్వారానే మార్పు సాధిస్తామని తెలియజేస్తూ రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించే రకంగా కృషి చేయాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వేణు, గణేష్,సందీప్ మరియు నగర నాయకులు బాబురావు, ఆసిఫ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటీ వీర నారీమణుల బలిదానమే ఆధునిక మహిళల అభ్యున్నతికి, సాధికారతకు స్ఫూర్తిగా నిలిచింది

### గోదావరి ప్రగతిశీల మహిళా సంఘం (POW) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

**బోధన్ మార్చ్ 16 ( ప్రజా జ్యోతి )** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని మార్చి 1 నుండి 31 వరకు జరపాలని ప్రగతిశీల మహిళా సంఘం (POW) రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈరోజు బోధన్ పట్టణంలోని రాకాసిపేట లో POW బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. గోదావరి మాట్లాడుతూ 167 సంవత్సరాల క్రితం 1857లో అమెరికాలోని న్యూయార్క్ లో 8 గంటల పని దినానికై, పని ప్రదేశాల్లో సౌకర్యాల కోసం, సమాన పనికి సమాన వేతనాల కై మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమించారని దానిలో 146 మంది కాల్చివేతకు గురయ్యారని నాటి వీర నారీమణుల బరిదానమే ఆధునిక మహిళల అభ్యున్నతికి, తదుపరి సాధించిన సాధికారతకి, విజయాల కి, విశ్వాసాలకి స్ఫూర్తిగా నిలిచిందని తెలియజేశారు. సమాజంలో సగభాగమైన మహిళల



హక్కుల కోసం, సమానత్వ సాధన కోసం, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడాల్సిన కర్తవ్యాన్ని కొనసాగించాలని గుర్తుచేసే రోజు అని అన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం రాముడి పేరు తో రాజకీయ కుయుక్తులతో లబ్ధి పొందాలని చూస్తున్న విధానాన్ని ప్రజలందరూ గమనించాలని మతోన్మాదంతో ప్రజలను విభజించి పాలించే దుర్మార్గపు నీతిని ఎండగట్టాలని మోడీ ప్రభుత్వం అనుసరించే మతోన్మాద ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని మన హక్కులను, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని వి. గోదావరి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి బీ పాషా బేగం అధ్యక్షత వహించగా పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, జిల్లా నాయకురాలు నర్సక్క, మరియు అనీస్ ఫాతిమా బేగం మాట్లాడారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నడి ఊర్ల హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు....

బోధన్,16 మార్చి (ఆదాబ్ హైదరాబాద్) : బోధన్ పట్టణంలోని చావిడి వద్ద నడి ఊర్ల హనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకులతో విశేషంగా అలంకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఉదయ్ శర్మ మాట్లాడుతూ నడి ఊర్ల హనుమాన్ మందిరంలో



ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు, దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యమానికి సహకరించాలని కోరారు. అన్నదానం చేయాలనుకునే భక్తులు ఆలయంలో సంప్రదించాలని సూచించారు..

## బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

### మోడీ దిష్టి బొమ్మ దహనం

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 16**
ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్ లో అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును నిరసిస్తూ శనివారం బీఆర్ ఎస్ శ్రేణులు మాక్లూర్ మండలం మాణిక్ భండారు చెక్క వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సి కవితను అక్రమంగా అరెస్ట్ చేయడం ఇది సరైన పద్ధతి కాదన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బడుగు సత్యనారాయణ,షేర్ ఖాన్, హబీబ్, వేణు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితను చేయడం సిగ్గుచేటు టిఆర్ఎస్ నాయకులు



**బోధన్,16 మార్చి ( ప్రజా జ్యోతి ) :** నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని బోధన్ బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కవిత అరెస్టుకు నిరసనగా శనివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి నిరసన తెలుపుతూ రైల్వే గేట్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతుందని, ఐటి, ఈడీ, సిబిఐ లాంటి జాతీయ దర్యాప్తు సంస్థలను జేబులో పెట్టుకున్నారని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఒక రోజు ముందు అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ బెంజర్ గంగారం, నాయకులు రజాక్, శ్రీనివాస్, మధు, జాకీర్, రవిశంకర్ గౌడ్, సాగర్ తదితరులు ఉన్నారు.

## మాదిగ సదస్సును జయప్రదం చేయాలి

బోధన్,16 మార్చి ( ప్రజా జ్యోతి ) : ఎస్సీ వర్గీకరణకై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ సకల అభివృద్ధి కొరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాదిగ, మాదిగ ఉపకులాల సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం బోధన్ పట్టణంలోని వీరేశలింగం పార్కులో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం ఏర్పాటు చేసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బెల్లడిగే సుధాకర్, పట్టణ ఇంచార్జ్ వీరపురం పోశెట్టి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లెపూ రమణ, మండల నాయకులు పెరవల్లి హృదయ రంజన్, అధికార ప్రతినిధి సురేష్, ఉపాధ్యక్షులు ప్రవీణ్, బోధన్ నియోజకవర్గ నాయకులు నాగురావ్, నర్సింలు, సతీష్ తదితరులు ఉన్నారు.



# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన గురించి అవగాహన సదస్సు మరియు వివిధ అంశాలలో పోటీల నిర్వహణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 16:** నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఈరోజు యువతి యువకులకు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించడం కోసము తీసుకోవాల్సిన చర్యలు వ్యాధికి సంబంధించిన అవగాహన కార్యక్రమాల గురించి వ్యాధి నిర్మూలనకు దోహదపడాల్సినటువంటి అంశాల గురించి వ్యాసరచన, చిత్రలేఖనం మరియు క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 90 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. పోటీలను ప్రారంభిస్తూ జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలన అసాధ్యమైన విషయమేమీ కాదని అందరికీ అవగాహన కల్పించినప్పుడు ఈ వ్యాధిని సమూలంగా ప్రబలకుండా చేయవచ్చని తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వం ఎన్నో అవగాహన కార్యక్రమాలు నివారణ చర్యల ద్వారా వేగంగా ఎయిడ్సును అరికట్టగలిగిందని ప్రజల సహకారము ముఖ్యంగా యువతీ యువకుల యొక్క అవగాహన ద్వారా పూర్తిగా నిర్మూలన సాధ్యమేనని ఆవిడ




తెలిపారు.ఎయిడ్స్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ సేతు మాధవ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేసే ప్రయత్నాలను మించి ప్రజలు విస్తృతంగా ఎయిడ్స్ గురించి తెలియని వాళ్ళకి తెలిసేలా చెప్పడం అరక్షిత లైంగిక సంబంధాలు వాటి వల్ల వచ్చే ఇబ్బందులను తెలియజేయడం ద్వారా ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని




అందుకోసం ప్రతి గ్రామంలో ఉండే యువతి యువకులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమం యొక్క ముగింపులో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ సుధాకర్ మాట్లాడుతూ రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా అన్ని వ్యాధుల నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చని దానికోసం ముఖ్యంగా అవగాహన అవసరమని అలాంటి అవగాహనను కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్రాన్ని అభినందించారు. పోటీలలో పాల్గొన్న యువతి యువకులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు... పోటీల యొక్క విజేతలకు నగదు బహుమతిని మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ సుధాకర్ ,స్రవంతి, పవన్ ,హరీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన





**సిరికొండ, మార్చ్ 16 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** ఆరుగాలం కష్టించి ఎండనక వాననక రాత్రనకా పగలనకా రైతు నిద్రను కూడా మరిచి కష్టపడి పండించిన వరి పంట చేతికొచ్చిన వేళ వరుణుడు ఆగ్రహించి వడగండ్ల వానతో విజృంభించడంతో శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో భారీ నుండి అతి భారీ వర్షం కురవడంతో పాటు తాటిపల్లి, చీమనుపల్లి, పందిమడుగు, మైలారం, సిరికొండ, చిన్నవాల్గోట్, పెద్దవాల్గోట్, కొండూరు, కుర్దుల్పేట్, న్యావనంది, రావుట్ల గ్రామాలలో భారీ వడగండ్లు పడడంతో పంట చేలల్లో వడ్లు నేలరాలడంతో రైతులు దుఃఖ సాగరంలో మునిగారు ప్రతి సంవత్సరం మార్చి ఏప్రిల్ మాసాలలో వడగండ్ల వానలు పడడంతో తాము ప్రతిసారి పంట నష్ట నష్టపోయి బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# విజయ సంకల్ప యాత్ర మోడీ బహిరంగ సభ విజయవంతం చేయండి -అర్బన్ ఎమ్మెల్యే

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మార్చి 16:** భారతీయ జనతా పార్టీ (బిజెపి ) ఇందూర్ జిల్లా



అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు హాజరు అయ్యారు అనంతరం వారు మాట్లాడుతు ఇందూర్, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్స్ కలిపి 18 తేదీన ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ జగిత్యాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు విచేస్తున్నారని, తెలియజేసారు, ప్రపంచ ప్రక్యత నాయకునిగా పేరు పొందిన నరేంద్రమోడీ గారు మొదటిసారిగా జగిత్యాల పట్టణానికి రావడం అక్కడ ప్రజలందరూ ఆ మహనీయుని రాక కోసం ఎదురుచూస్తు న్నారని, ఇందూర్ పార్లమెంట్ 7 నియోజకవర్గల నుండి లక్ష మందికి పైగ ఈ సభలో పాల్గొంటారని,ఈ సభ, మోడీగారి రాక ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తుందని, ఇందూర్ పార్లమెంట్ విజయం ఈ సభతో ఖాయం అయినట్లే అని,దేశంలో నరేంద్ర మోడీగారి నాయకత్వంలో మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం పక్క అని, దేశం మొత్తంలో 400 సీట్లు గెలుచుకుంటాం అని, తెలంగాణలో కూడా అధిక సీట్లు 12 పైన బిజెపి గెలుస్తుందని, ముఖ్యంగా ఇందూర్ లో అధిక మెజారిటీతో ఎంపీ స్థానాన్ని గెలిపిచ్చుకుంటాం అని ధీమా వ్యక్తం చేసారు.ఇప్పటికే గత కొద్ది రోజులుగా బిజెపి అగ్రనాయకులు వరుస సభలతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,అసెంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం, కార్పొరేటర్స్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రావంతి రెడ్డి,సుక్క మధు, ఎర్రం సుదీర్, ఇల్లెందుల మమతా ప్రభాకర్,బీజేపీ నాయకులు, భాస్కర్, మఠం పవన్, హరీష్ రెడ్డి, నరేష్,హరీష్, పవన్ ముందడ,తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సందడి చేసిన సినీ తార రాశిఖన్నా

### -నగరంలో రోబోటిక్ టెక్నాలజీతో ఆపరేషన్లు నిర్వహిస్తున్న నోవ లైఫ్ ఆసుపత్రి సిబ్బంది..

**నిజామాబాద్, మార్చి 16( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ నగరంలో శనివారం ప్రముఖ సినీ తార రాశిఖన్నా.సందడి చేసింది.నొవలైఫ్ ఆసుపత్రి 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తర తెలంగాణలోని మొట్టమొదటి రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ప్రముఖ వైద్యులు నవీన్ మాలు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా నూతన టెక్నాలజీతో మార్పిడి రోబోటిక్ టెక్నాలజీతో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.సినీ తారను వీక్షించడానికి అభిమానులు భారీగా తరలివచ్చారు..



# 30 ఏళ్లుగా వైద్య సేవలు అమోఘం

### పేదవారికి ఉచితంగా సేవలందిస్తూ బాంబే నర్సింగ్ హోమ్..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ.

**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మార్చ్ 16:** 30 ఏళ్లుగా నిరంతరాయంగా వైద్య సేవలు అందిస్తూ, నిజామాబాద్ జిల్లా ప్రజలకు మనుండి మెరుగైన వైద్య సేవలతో పాటు ఉచితంగా సేవలు అందిస్తున్నారని అన్నారు. డాక్టర్టి.నరేంద్ర సేవలు అమోఘమని అన్నారు. శనివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తా వద్ద బాంబే నర్సింగ్ హెూమ్ ను అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,నగర మేయర్ దండు నీతూ కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అత్యాధునిక పరికరాలు ఏర్పాటుచేసి ఆధునికరించడం తో మరెన్నో సేవలు ఇకనుంచి అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఇప్పటినుంచి ఆసుపత్రిలో డెంటల్ సేవలు అందుబాటులో కి రానున్నట్లు తెలపడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి యాజమాన్యం డాక్టర్ టి.నరేంద్ర, డాక్టర్ శాంతన్ రావు మాట్లాడుతూ. నగర ప్రజలకు డెంటల్ సౌకర్యం అందుబాటులో అందుబాటులోకి వచ్చిందని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కామిని, డాక్టర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.




# సీనియార్టీ కి ప్రాధాన్యత ఇవ్వాలి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 16:** ఇంటర్ స్పాట్ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఇస్తారాజ్యంగా చీఫ్ ఎగ్జామినర్ గా నియమిస్తున్న అధికారులు.సీనియార్టీని పాటించకుండా జూనియర్లు చీఫ్ ఎగ్జామినర్ గా అపాయింట్మెంట్.ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో ఉన్న అధ్యాపకుల సంఘాల నాయకులు రిప్రజెంటేషన్ ఇచ్చిన పట్టించుకోని క్యాంప్ ఆఫీసర్.ఇంటర్ బోర్డు నిబంధన ప్రకారం మొదటి ప్రాధాన్యత గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఉన్న రెగ్యులర్ లెక్చర్లకు చీఫ్ ఎగ్జామినర్ గా ఇవ్వాలి కానీ ఆ నిబంధన పాటించకుండా ఇతర ఇతర కళాశాల అధ్యాపకులకు అర్హత లేకుండా లేకుండా చీఫ్ ఎగ్జామినర్ గా అపాయింట్మెంట్ చేస్తున్నారు.ఇదంతా ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుంది. ఈవిషయంలో శనివారం ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నేతలు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా Tgla,711, tgla359, tgla 475 సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు అక్కం విష్ణు, భాస్కర్, లక్ష్మీ నారాయణ, టి,నర్సింలు,రామకృష్ణ రెడ్డి,విట్ఠల్, గంగాధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

